# కా॥ జశ్వంత్ మృతిపట్ల వివిధ పార్టీల, సంస్థల సంతాప ప్రకటనలు

**సిపిఐ(ఎం-ఎల్)** కేంద్రకమిటి కార్యదర్శివర్గ సభ్యుడు కామ్రేడ్ జశ్వంతరావు మరణవార్త మా పార్టీ కామ్రేడ్స్ అందరినీ అత్యంత విషాదంలో ముంచి వేసింది. 50 ఏళ్ళకు పైబడిన సుదీర్ఘ విప్లవ జీవితం కల్గిన కామ్రేడ్ జస్వంతరావుగారి మృతి, సిపిఐ(ఎం-ఎల్) పార్టీకే కాకుండా, యావత్ విప్లవోద్యమానికి తీరని లోటు. 'జనశక్తి', 'క్లాస్ స్ట్రగుల్' పత్రికల సంపాదకుడిగా, కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి స్మారక ట్రస్టు నిర్వాహకుడిగా, ఆర్థిక విశ్లేషకుడిగా, వక్తగా, ఉద్యమకారుడిగా ఆయన సేవలు మరువరానివి. కామ్రేడ్ జశ్వంతరావుగారి మృతికి సిపిఐ(ఎం-ఎల్) ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్ర కమిటీలకు మా రాష్ట్రకమిటి తరఫున మా ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేస్తున్నాం. వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియ జేయవలసిందిగా కోరుతున్నాం. కామ్రేడ్ జస్వంతరావుగారికి మా విప్లవ జోహార్లు తెలియజేస్తున్నాం.

**డి.వి. కృష్ణ,** కార్యదర్శి

**28-08-20** **పి. రంగారావు,** సహాయ కార్యదర్శి

**తెలంగాణ రాష్ట్రకమిటి, సిపిఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ**

☉ ☉ ☉

**సిపిఐ(ఎం-ఎల్)** కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు, "జనశక్తి", "క్లాస్ స్ట్రగుల్" పత్రికల సంపాదకులు, "తరిమెల నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్" ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ జస్వంతరావు రాత్రి 8 గంటలకు అంతిమ శ్వాస విడిచారని సిపిఐ(యం-యల్) ఆంధ్రప్రదేశ్ కమిటీ నుంచి కా. ఎస్. ఝాన్సిగారి ప్రకటన ద్వారా తెలిసింది. కామ్రేడ్ మరణం అత్యంత విషాదకరం .

సిపిఐ(యం-యల్) కామ్రేడ్ జస్వంతరావుకి విప్లవ జోహార్లు.వారి కుటుంబ సభ్యులకు, వారి పార్టీ శ్రేణులకు సానుభూతి తెలియజేస్తున్నం. విప్లవోద్యమంలో సుదీర్ఘ చరిత్ర గలిగిన కామ్రేడ్ని కోల్పోవడం నష్టకరం

**కా॥ వై. సాంబశివరావు,**

**విజయవాడ** **రాష్ట్ర అధికార ప్రతినిధి**

**27-8-2020** **సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ**

☉ ☉ ☉

**కామ్రేడ్** జశ్వంతరావుకు విప్లవ జోహార్లు. సిపిఐ(ఎం-ఎల్) కేంద్రకమిటి సభ్యులు, ఆ పార్టీ కేంద్ర పత్రిక 'క్లాస్‌స్ట్రగుల్' మరియు 'జనశక్తి' (తెలుగు) పత్రికల సంపాదకులుగా వున్న కామ్రేడ్ జశ్వంతరావు కోవిడ్-19 పరీక్షలో పాజిటివ్ రావటంతో వారం క్రితం ఆసుపత్రిలో చేరారు. దీర్ఘకాలంపాటు ఆయన తన సంస్థలో నాయకుడిగా విప్లవోద్యమ కృషి సాగించారు.

కామ్రేడ్ జశ్వంతరావుకు విప్లవ జోహార్లర్పిస్తూ సిపిఐ(ఎం-ఎల్) కేంద్రకమిటికి, మరియు ఆయన కుటుంబసభ్యులకు హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాం.

**కె.ఎన్. రామచంద్రన్**

**27-08-20** **జనరల్ సెక్రటరీ**

**సిపిఐ(ఎం-ఎల్) రెడ్‌స్టార్**

☉ ☉ ☉

**సిపిఐ(ఎం-ఎల్)** కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు, "జనశక్తి", "క్లాస్ స్ట్రగుల్" పత్రికల సంపాదకులు, "తరిమెల నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్" ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ పి. జస్వంతరావు ఈ రాత్రి 8 గంటలకు అంతిమశ్వాస విడిచారు. కోవిడ్ నుండి బయట పడ్డప్పటికి ఊపిరితిత్తుల వ్యాధి ముదిరి కామ్రేడ్ జస్వంతరావు అమరులయ్యారు వారికి సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ విప్లవ జోహార్లర్పిస్తున్నది

**సాదినేని వెంకటేశ్వరరావు**

**27-8-2020** **కేంద్ర కమిటీ సభ్యులు**

**సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ**

☉ ☉ ☉

**కా॥ జస్వంతరావుగారి** మృతి భారత విప్లవోద్యమానికే తీరని నష్టం. ప్రస్తుత కాలంలో భారతదేశంలోని గొప్ప విప్లవ మేధావులలో ఆయన ఒకరు. ఆయన మృతి వార్త విచారానికి గురిచేసింది. గొప్ప విప్లవ కమ్యూనిస్టు నాయకుడైన కా॥ తరిమెల నాగిరెడ్డి వారసత్వాన్ని ఆయన ముందుకు గొనిపోయారు. ఆయనకు విప్లవ జోహార్లు.

**27-08-20** **బి. సూర్యసాగర్**

**10:00** p.m. **అధ్యక్షులు, టి.ఎన్. మెమోరియల్ ట్రస్టు**

☉ ☉ ☉

**సి.పి.ఐ(ఎం-ఎల్)** కేంద్ర కమిటీ కార్యవర్గ సభ్యులు, జనశక్తి, క్లాస్‌స్ట్రగుల్ పత్రికల సంపాదకులు, కామ్రేడ్ పి. జశ్వంత్‌రావుగారి మృతి పట్ల ఎస్.యు.సి.ఐ (కమ్యూనిస్ట్) రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సంతాపం తెలియజేస్తోంది. దేశంలో ఫాసిజం పెరుగుతున్న నేటి సందర్భంలో ఐక్య వామపక్ష ఉద్యమం చాలా అవసరం ఉన్న నేటి పరిస్థితిలో ఆయన మృతి ఎంతో నష్టదాయకము.

**బి.ఎస్.అమర్ నాథ్**

**28-08-2020** **రాష్ట్ర కార్యదర్శి**

**ఎస్.యు.సి.ఐ (కమ్యూనిస్ట్), ఆం.ప్ర.**

☉ ☉ ☉

**సిపిఐ(ఎం-ఎల్)** కేంద్ర కార్యదర్శి వర్గసభ్యులు కామ్రేడ్ జశ్వంతరావు ఆకస్మిక మరణంపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాము. కామ్రేడ్ జస్వంత్‌కు అరుణారుణ జోహార్లు. సిపిఐ(ఎం-ఎల్) లిబరేషన్ పార్టీ కేంద్రకమిటీ తరపున కామ్రేడ్ జస్వంత్‌కు నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము.

**ఎన్. మూర్తి,**
**కేంద్రకమిటి**
**సిపిఐ(ఎం-ఎల్) లిబరేషన్**

☉ ☉ ☉

**కామ్రేడ్** జశ్వంతరావు మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ నివాళులర్పిస్తున్నాము. 'జనశక్తి'కి మరియు ఇతర ప్రగతిశీల పత్రిక లన్నింటికి ఇది పూడ్చుకోలేని నష్టం

**ఎమ్.వి. రెడ్డి,**
**కార్యదర్శి ఏ.పి. రాష్ట్రకమిటి**
**ఎమ్‌సిపిఐ(యు)**

1

☉ ☉ ☉